కేసీఆర్ వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

ముషీరాబాద్: తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ ఉద్యమ పోరాటం వల్లే ఏర్పడిందని బీఆర్ఎస్ గ్రేటర్ యువ జన కమిటీ సీనియర్ నాయకుడు ముఠా జైసింహ అన్నారు. సోమవారం ముషీరాబాద్ డివిజన్‌లోని పార్సిగుట్ట చౌరస్తాలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా డివిజన్ బీఆర్ఎస్ కమిటీ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా, బీఆర్ఎస్ జెండాలను ముఠా జైసింహ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాం క్షను నెరవేర్చే విధంగా కేసీఆర్ తన ప్రాణాలకు తెగిం చి పోరాడాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ గ్రేటర్ సీనియర్ నాయ కులు టి.సోమన్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్‌రెడ్డి, ఆకుల అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

రాంనగర్ చౌరస్తాలో..

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలు మూడవ రోజు ముగింపు వేడుకల సం దర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గం భారత్ జాగృతి కన్వీనర్ పరకాల మనోజ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో రాంనగర్ చౌరస్తాలో జాతీయ జెండా ఆవిష్కరణ, అమరవీరుల స్థూపంకి నివాళులర్పిం చారు. ముఖ్య అతిథిగా యువజన నాయకుడు ముఠా జైసింహ, భారత్ జాగృతి జనరల్ సెక్రటరీ తెలంగాణ ఐటీ ఫోరం అధ్యక్షులు నవీన్‌ఆచారి హాజరైయ్యారు.

దయారా మార్కెట్ వద్ద పండ్ల పంపిణీ..

తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అధ్య క్షతన రాంనగర్ డివిజన్ దయారా మార్కెట్ వద్ద డివిజన్ అధ్యక్షులు రావులపాటి మోజెస్ సమక్షంలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, మనోజ్‌గౌడ్, రమేష్‌యాదవ్, రజనీకాంత్ పాల్గొన్నారు.



పార్సిగుట్ట చౌరస్తాలో జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ గ్రేటర్ యువజన కమిటి సీనియర్ నాయకుడు ముఠా జైసింహ

కొంటింగ్‌కు సర్వం సిద్ధం

ఏవీకళాశాలలో 274 పోలింగ్ కేంద్రాలకు ఓట్ల లెక్కింపు



ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన ఓట్ల లెక్కింపు జరగనున్న దోమలగూడ ఏవీ కాలేజీ కౌంటింగ్ సెంటర్

కవాడిగూడ: ముషీరాబాద్ నియోజకవర్గంలో పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ కోసం కవాడి గూడ ఏవికళాశలలో సర్వం సిద్ధం చేశారు. కౌంటింగ్‌ను పురస్కరించుకొని సోమవారం ఉదయం నుంచే మంగళవారం జరిగే ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లను చేస్తున్నట్లు ముషీరాబాద్ నియోజకవర్గ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పాస్‌లు ఉన్న వారిని మాత్రమే అనుమతిస్తు న్నామని లేని పక్షంలో భారత్ స్కౌట్స్ వద్ద ఉన్న గేటువద్ద నిలిపివేయనున్నట్లు పేర్కొ న్నారు. పాస్‌లు, అనుమతి ఉన్నవారుమా త్రమే అధికారులు, సిబ్బంది మాత్రమే రావాలని అన్నారు. సార్వత్రిక ఎన్నికల కౌం టింగ్‌లో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ముషీరాబాద్ నియోజ కవర్గానికి చెందిన కౌంటింగ్ వివరాలను నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లక్ష్మీనారాయణ వివరాలను వెల్లడించారు.

- ● 14 టేబుల్స్ పై 20 రౌండ్ల పాటు కౌంటింగ్
- ● భారీ పోలీసు బందోబస్తు
- ● ముషీరాబాద్‌లో 3లక్షల 7వేల 556 ఓటర్లు
- ● ముషీరాబాద్ ఎఆర్‌వో లక్ష్మీనారాయణ వెల్లడి



కౌంటింగ్ సెంటర్ వద్ద పోలీస్ బందోబస్తు

- ◆ ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన 274 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవిఎం మిషన్‌లను 14టేబుళ్లపై లెక్కించ నున్నట్లు తెలిపారు.
- ◆ ముషీరాబాద్ నియోజకవర్గానికి సంబం ధించి ఓట్ల లెక్కింపు మొత్తం 20 రౌండ్లు ఉంటుందని, ప్రతి రౌండ్ ఫలితాలు అరగం టకోసారి విడుదలవుతాయని ఆయన వెల్ల డించారు.
- ◆ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఉదయం 5గంటల వరకే సిబ్బంది విధులకు హాజరు కవాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.
- ◆ ఉదయం ఏడు గంటలకు ఉన్నతాధికా రులు, అభ్యర్థుల సమక్షంలో స్ట్రాంగ్‌రూం లో భద్రపరిచిన ఈవిఎం మిషన్‌లను ఏవి కళాశాలలోని కౌంటింగ్ హాలుకు తీసు కువచ్చి ఉదయం 8గంటలకు కౌంటింగ్‌ను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.
- ◆ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ముషీరాబాద్ నియోజకవర్గంలో మొత్తం 274 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 3లక్షల 7వేల 556 ఓటర్లు ఉండగా లక్ష 51వేల 193 ఓటు హక్కు వినియోగిం చుకున్నారన్నారు.
- ◆ ఉదయం ఎనిమిది గంటలకు ఎన్నికల కౌం టింగ్ ప్రారంభం అవుతుందని ప్రతి టేబుల్ వద్ద ఒక కౌంటింగ్ సూపర్ వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్, అటెండర్లు మొత్తం 14 టేబుళ్ల వద్ద సిబ్బం ది విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు.
- ◆ కౌంటింగ్ కేంద్రంలో వచ్చే పార్టీ ఏజెంట్లు సెల్‌ఫోన్‌లు, పెన్నులు ఎలాంటి వస్తువులు తీసుకురావద్దని ఆయన సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను పార్లమెంట్ నియోజకవర్గం ఆర్‌వో సమక్షంలో లెక్కి స్తారని ఆయన తెలిపారు.
- ◆ అన్ని పార్టీల నాయకులు, కౌంటింగ్ కేంద్రా లకు వచ్చే ఏజెంట్లు సహకరించాలని కోరారు. ఎన్నికల కౌంటింగ్‌లో పాల్గొనే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, కౌంటిం గ్ హాలుకు కొద్ది దూరంలో మీడియా పాయింట్‌తోపాటు ప్రతీ అరగంటకోసారి రౌండ్ ఫలితాలు వెల్లడించనున్నట్లు ఆయన తెలిపారు.
- ◆ కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా ఉండేం దుకు చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్, దోమలగూడ సిఐ దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.ఐ శ్రీనివాస్‌రెడ్డితోపాటు పోలీసులు కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తూ ఎన్నికల అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం



డీఆర్సీ సెంటర్లలో సన్నాహాలు చేస్తున్న అధికారులు

అంబర్‌పేట: సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలోని అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గం ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధమైంది. అంబర్‌పేట నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కేంద్రం బర్కత్‌పురా రెడ్డి మహిళా కళాశాలలో అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. సోమవారం ఏఆర్ఓలు అపర్ణ, మారుతీదివాకర్‌ల పర్యవేక్షణలో లెక్కింపు ప్రక్రియకు సన్నాహాలు చేశారు. మొత్తం 17 టేబుళ్లపై 14 రౌండ్లలో లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుంది. ఉదయం 8 గంట లకు లెక్కింపు ప్రారంభమవుతుందని అధికారులు వివరించారు.

సన్మానం



నల్లకుంట: ఉద్యమకారులను ఏకం చేసి తెలంగాణ రాష్ట్ర సాధ నలో తన వంతు పాత్ర పోషించిన ఉద్యమకారుడు కొండం సత్య నారాయణరెడ్డి సేవలను నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం విస్మరించాయని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆరోపిం చింది. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలకు ఆ ఉద్యమకా రుడిని ఆహ్వానించకపోవడం విచారకరమన్నారు. సోమవారం సొసైటీ ఆధ్వర్యంలో నల్లకుంటలో తెలంగాణ ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రెడ్ క్రాస్ సొసైటీ హైదరా బాద్ జిల్లా చైర్మన్ భీమిరెడ్డి, బీజేపీ మైనార్టీ మోర్చా మీడియా కన్వీనర్ ఐజాక్‌రాజ్‌తో కలిసి సత్యనారాయణరెడ్డిని శాలువాతో సన్మా నించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, బీజేపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరాటేను జాతీయ క్రీడగా అభివృద్ధి చేయాలి



కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులతో రాపోలు సుదర్శన్

కాచిగూడ: ఆత్మరక్షణకు దోహదపడే కరాటేను జాతీయ క్రీడగా అభివృద్ధి చేయాలని జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా (జేకేఏఐ) చీఫ్ ఎగ్జామి నర్ రాపోలు సుదర్శన్ అన్నారు. కరాటేకు దేశవ్యా ప్తంగా ప్రజల నుంచి మంచి ఆదరణ ఉందని తెలి పారు. సోమవారం కాచిగూడ హెల్త్‌లీగ్ ప్లే గ్రౌండ్‌కు చెందిన కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. బాలలు, యువతీయువకులు, మహిళలు తమ ఆత్మరక్షణ కోసం కరాటేను నేర్చుకోవాలని సూచించారు. నిరంతర సాధన ద్వారా కరాటేలో ప్రావీణ్యం సాధించవచ్చని తెలిపారు. కరాటే టెస్ట్‌లో ఉత్తీర్ణులై అద్విక్ మహారాజ్, ఉన్నతి అనిల్‌హుబ్బి, కరత్ అనన్య, గజానంద్ అర్జున్‌లు జూనియర్ రెడ్ బెల్ట్, భానుప్రకాష్ ఎల్లో బెల్ట్, శ్రీవల్లి, అభిరాజ్, వివే క్‌లు ఆరెంజ్ బెల్ట్, రితేష్ గ్రీన్‌బెల్ట్, ప్రజ్ఞ గైక్వాడ్ బ్లూ బెల్ట్‌లు సాధించారు. హెల్త్ లీగ్ జనరల్ సెక్రటరీ శాం తిస్వరూప్, కర్ణాటక సాహిత్య మందిర్ అధ్యక్షుడు విఠల్‌జోషి, కరాటే మాస్టర్లు దామోదర్ నాయక్, పవన్‌కల్యాణ్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫీవర్‌లో రోగులకు పండ్ల పంపిణీ

నల్లకుంట: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు సోమవారంతో ముగి శాయి. సోమవారం స్థానిక ఫీవర్ ఆసుపత్రిలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ రోగులకు పండ్లు పం పిణీ చేశారు. ఫీవర్ ఆసుపత్రి సీఎస్ ఆర్ఎంవో డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నల్లకుంట డివి జన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మిర్యాల రవీందర్, రమణానాయుడు, ఎస్ఎస్.మూర్తి, కూర నరేందర్, ఇర్ఫానా సుల్తానా, భాస్కర్‌గౌడ్, ప్రదీప్‌రావు, క్రిసోలైట్, లావణ్య, శోభారాణి, కలీం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



రెడ్ బిల్డింగ్ చౌరస్తాలో తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యే కాలేరు తదితరులున్నారు.

రాష్ట్ర ఏర్పాటులో బీఆర్ఎస్ పాత్ర కీలకం..

అంబర్‌పేట: తెలంగాణ అభ్యున్నతికి బీఆర్ఎస్ పార్టీ చేసిన కృషి చిరస్మరణీయమని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా బీఆర్ఎస్ అదిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు మూడ్రోజుల పాటు నిర్వహించే సం బరాల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాల్గొన్నారు. సోమవారం బాగ్ అంబర్‌పేట డివిజన్ రెడ్‌బిల్డింగ్ చౌరస్తా వద్ద జెండా ఎగురవేసి తెలంగాణ ఏర్పా టులో బీఆర్ఎస్ పాత్ర ఎంతో గొప్పదన్నారు. తెలంగాణ ప్రజానీకం వెంట బీఆర్ఎస్ పార్టీ ఉంటుందన్నారు. కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, శ్రీరాములు ముదిరాజ్, చందు, శివకుమార్, బాల్‌రాజ్

తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత కేసీఆర్‌దే..

కాచిగూడ: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కాచిగూడ లింగంపల్లిలోని పార్టీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరా టం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించింది కేసీఆ రేనన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్య మకారులు కీలకపాత్ర పోషించారన్నారు. బీఆర్ఎస్ కాచిగూడ డివిజన్ ఇన్‌చార్జి డాక్టర్ బద్దుల ఓంప్రకా ష్‌యాదవ్, డాక్టర్ శిరీష, ఎర్ర భీష్మదేవ్, సునీల్ బిడ్లాన్, శ్రీకాంత్, రవీందర్‌యాదవ్, ప్రతిభ, ఎస్. మహేందర్ నాయి, బాబు, పాల్గొన్నారు.



కాచిగూడలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాలేరు

కౌంటింగ్ కేంద్రంలో ఏజెంట్లు క్రియాశీలకంగా ఉండాలి



మాట్లాడుతున్న డాక్టర్ ఎన్.గౌతంరావు

కాచిగూడ: సికింద్రాబాద్ పార్లమెంట్ గడ్డపై కమలం జెండా మరోసారి ఎగరడం ఖాయమని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు అన్నారు. సోమవారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజవకర్గ కౌంటింగ్ ఏజెంట్ల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ ఏజెంట్లు జాగ్ర త్తగా ఉండాలని, కౌంటింగ్ పూర్తయ్యేంత వరకు ప్రతి ఒక్క ఏజెంట్ క్రియాశీలకంగా ఉండాలని సూచించారు. పార్టీ నేతలు ప్రకాష్‌రెడ్డి, శ్యామ్‌సుం దర్‌గౌడ్, ఎడెల్లి అజయ్‌కుమార్, మేకల సారంగపాణి, కార్పొరేటర్ దీపిక తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి దానకిషోర్‌కు వినతి

లాలాపేట: సమస్యలు పరిష్కరించాలని ఓయూ బోధనేతర ఉద్యోగ సంఘాల నాయకులు సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ దానకిషోర్‌కు వినతిపత్రం అంద జేశారు. 2001- 2004 వరకు నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని, సెప్టెంబర్ 2004 తర్వాత నియమితులైన ఉద్యోగులకు సీపీ ఎస్ అమలు చేయాలన్నారు. బోధనేతర ఉద్యోగుల పదవుల్లో టీచర్లను నియమించవద్దని పదోన్నతుల అవకాశం కల్పించాలన్నారు. టీచింగ్, నాన్ టీచింగ్ మధ్య ఒకే రకమైన సర్వీస్ కండీషన్స్ అమలు చేయాలన్నారు. వినతి ఇచ్చిన వారిలో ఎన్‌జీఓస్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్, నాగరాజు, శివ, శంకర్, విజ య్‌కుమార్, అక్బర్ భేగ్, భీమయ్య, శంకరయ్య, అశోక్, యూసూఫ్, రాకేష్, కృష్ణ, జలీల్ ఉన్నారు.



దానకిషోర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఓయూ ఉద్యోగులు

మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయం

కవాడిగూడ: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 4వం దల సీట్లతో గెలుపొంది నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ టి. రవీందర్ ధీమా వ్యక్తం చేశారు. దోమల గూడలోని అడ్వకేట్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పదేండ్ల బీజేపీ ప్రభుత్వం హయాంలో దేశం ఎంతో అభి వృద్ధి చెందిందని, నేడు ప్రపంచ దేశాలతో అభి వృద్ధిలో మన దేశం పోటీపడుతుందని అన్నారు.

సీఎంకు సత్కారం



సీఎంను సత్కరిస్తున్న మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి వెన్న సదానంద

లిబర్టీ: రాష్ట్రాన్ని ప్రగతి పదం వైపు నడిపిస్తున్న తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి వెన్న సదానంద సత్కరించారు. సోమవారం ఆయనను కలిసి దళితుల ఎదుర్కొంటున్న సమస్యలను వివరిం చి వినతపత్రం సమర్పించి ఆత్మీయ సత్కారం చేశారు. గడిచిన ఆరు నెలల కాలంలో తెలం గాణ రాష్ట్ర ప్రగతి పథకం వైపు తీసుకెళ్తుందని తెలిపారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరించాలని కోరారు.

19న సదస్సు

పంజగుట్ట: సమతా ధ్యాత్మిక మూర్తి అన్న మయ్య జయంతి సందర్భంగా 'అందరికీ శ్రీహరే అంతరాత్మ' పుస్తకావిష్కరణ, ద్వేషం, అసమానత్వాలకి వ్యతిరేకంగా హిందూమతం అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీ విజయ శంకర స్వామి తెలిపారు. కార్యక్రమ కరప త్రాన్ని హిందూస్ ఫర్ ప్లూరలిటీ అండ్ ఈక్వా లిటీ అధ్యక్షుడు శ్రీ సాధు త్రినాథ దాస్, బిర్లా మందిర్ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాచా ర్యులుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ .. ఈ నెల 19వ తేదీన అన్నమయ్య జన్మదినం సందర్భంగా హైదరాబాద్ బిర్లా సైన్స్‌సెంటర్‌లోని భాస్కర ఆడిటోరియంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు.

ప్రశాంతంగా టీఎస్ లాసెట్

లాలాపేట: టీఎస్ లాసెట్-2024 సోమవారం ప్రశాంతంగా జరిగింది. కంప్యూటర్ బేస్డ్ టెస్టు మూడు షిఫ్టులుగా ఉదయం 9 నుంచి 10.30 వరకు, 12.30 నుంచి 2 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 5.30 గంటల వరకు జరిగింది. తెలంగాణలో 79.68, ఏపీలో 71.58, మొత్తంగా 79.45 శాతం మంది అభ్య ర్థులు లాసెట్ పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ విజ యలక్ష్మీ తెలిపారు. దీనికి సంబంధించిన ప్రాథమిక కీని ఈ నెల 6న వెబ్‌సైట్‌లో ఉంచుతామన్నారు.

సామాజిక సేవలను విస్తృతం చేయాలి



మాతావాకర్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ మురళీధరుడిని సత్కరిస్తున్న దృశ్యం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: సామాజిక సేవలను మరింతగా విస్తృతం చేస్తూ పేద ప్రజల హితం కోసం పని చేయాలని వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షులు వి.నాగభూ షణం అన్నారు. మాతావాకర్స్ క్లబ్ నల్లకుం ట ఆధ్వర్యంలో వీఎస్‌టీ రోడ్డులో గత 54 రోజులుగా నిర్వహించిన ఉచిత మజ్జిగ, చలివేంద్రం ముగింపు కార్యక్రమం జరిగిం ది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగభూషణం మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పని చేస్తున్న మాతావాకర్స్ క్లబ్‌ను స్ఫూర్తిగా తీసుకోని పని చేయాలని సూచించారు. అనంతరం క్లబ్ ఆధ్వర్యంలో విస్తృతంగా సేవలు అందిస్తున్న అధ్యక్షులు డాక్టర్ వై.మురళీధరుడిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆదర్శనీయుడు

కాచిగూడ: గాంధీజీ పిలుపుతో మొట్ట మొదట క్విట్‌ఇండియా ఉద్యమంలో రెం డోసారి రజాకార్లు, నిజాంకు వ్యతిరేకంగా, మూడోసారి తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమాల్లో పాల్గొన్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నేటి తరానికి ఆదర్శనీ యుడని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవిర్భావం సం దర్భంగా సోమవారం నారాయణగూడలోని పద్మశాలి భవన్ వద్ద బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి 'భార తరత్న' ఇవ్వాలని కోరారు. అవ్వారి భాస్కర్, చెరుకుస్వామి తదితరులు పాల్గొన్నారు.



కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కందగట్ల స్వామి

ఉద్యమకారులకు న్యాయం చేయాలి

లాలాపేట: సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యమకారు లకు ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేసి తగిన న్యాయం చేయాలని పలువురు వక్తలు కోరారు. సోమవారం తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టీవీ యూవీ) చైర్మెన్ కంచర్ల బద్రి అధ్యక్షతన ఓయూలో తెలంగాణ అమరవీరుల సం స్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం దశాబ్ద కాలంగా తెలంగాణ ఉద్యమకారు లను పూర్తిగా విస్మరించిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఈ దశాబ్ది వేడుకలకు ఉద్యమకా రులను ఆహ్వానించడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రధానంగా ఉద్యమకారులకు ప్రక టించిన 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించ డంలో కార్యచరణ ప్రారంభించాలన్నారు. ఓయూలో అమరవీరుల స్థూపం నిర్మాణం చేయడంతో పాటు ఇప్పటి వరకు సహాయం అందని అమరుల కుటుంబాలను ఆదుకో వాలన్నారు. 2009 నుంచి 2014 వరకు జరి గిన ఉద్యమంలో తమ విలువైన సమయాన్ని కోల్పోయామని అందుకుగాను ప్రభుత్వం ఇచ్చే ఉద్యోగ నోటిఫికేషన్లలో ఉద్యమకారులకు వయోపరిమితి సడలించ డంతో పాటు వెయిటేజి మార్కులు కల్పిం చాలన్నారు. ఉద్యోగాలు రాని ఉద్యమకారు లను ఆర్థిక సహాయం అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలనీ పేర్కొన్నారు. స్వతంత్ర సమరయోధులుగా గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ఉద్యమ సమయంలో తమపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రొ. తాటికొండ వెంకట రాజయ్య, ప్రొ. పంత్కాల శ్రీనివాస్, విద్యా ర్థి ఉద్యమ నాయకులు దరువు ఎల్లన్న, జం పాల రాజేష్, మందాల భాస్కర్, దుర్గం భాస్కర్, రవీందర్ నాయక్ పాల్గొన్నారు.

ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్

బంజారాహిల్స్: ఓట్ల లెక్కింపు సమయంలో ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి నిమిషం ఫలితాలపై దృష్టిపెట్టాలని సికిం ద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ సూచించారు. పార్లమెంట్ పరిధిలోని ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, సన త్‌నగర్, సికింద్రాబాద్, ముషీరాబాద్, అంబ ర్‌పేట, నాంపల్లి నియోజకవర్గాల కాంగ్రెస్ ఏజెంట్ల సన్నాహక సమావేశం సోమవారం బంజారాహిల్స్‌లోని బంజారాభవన్‌లో జరి గింది. 120 మంది కౌంటింగ్ ఏజెంట్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంగళవారం ఉదయం 6 గంటలకే ఏజెంట్లు కౌంటింగ్ హాల్‌లోకి చేరుకోవాలన్నారు. ఎగ్జిట్‌పో ల్స్‌ను నమ్మవద్దని, భారీ మెజార్టీతో కాం గ్రెస్ గెలవబోతుందన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ మామిడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నేతలు నాగభూషణం, బండ సురేష్, శ్రీనివాస్‌యా దవ్, మహేందర్, సుదీప్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

జల్సాలకు అలవాటుపడి బైక్ చోరీలు



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ శంకర్, సీఐ చంద్రశేఖర్

హిమాయత్‌నగర్: జల్సాలకు అలవాటుపడి దొంగతనాలు చేస్తున్న ఓ వ్యక్తితో పాటు మైనర్‌ను నారాయణగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుండి దొంగిలించిన ఒక ద్విచక్రవాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం నారాయణ గూడ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ శం కర్, ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ వివరాలను వెల్లడించారు. గత నెల 22న బర్కత్‌పురా ప్రాంతానికి చెందిన అర్కపల్లి శిథిరాజు తన ఇం టి ముందు పార్క్ చేసిన టీవీఎస్ బైక్ కనిపించడం లేదంటూ నారాయణగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు, రాంకోఠి చౌరస్తాలో వాహన తనిఖీ లలో అంబర్‌పేట్‌కు చెందిన సిమోన్ రాజ్, నాంపల్లికు చెందిన 17 ఏళ్ల మైనర్ బాలుడు దొంగతనానికి గురైన బైక్‌తో పట్టుపడ్డారు. వారిని విచారించగా ఆ బైక్‌ను దొంగలించినట్లు ఒప్పుకున్నారు. నిందితులు సిమోన్ రాజ్ వాల్ పెయింటింగ్, మైనర్ బాలుడు మెకానిక్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారికి వచ్చే డబ్బులు సరిపోక ఇలా దొంగతనాలు చేస్తూ , జల్సాలు చేస్తు న్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. సిమోన్ రాజ్ గతంలో నారాయణగూడ , అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు కేసు లలో నిందితుడిగా ఉన్నాడు. ప్రస్తుతం కోర్టులో కేసులు పెండిం గ్‌లో ఉన్నాయి, బెయిల్ పై బయటకి వచ్చి ఇలా దొంగతనాలు చేస్తున్నట్లు ఏసీపీ శంకర్ తెలిపారు. వారి పై కేసు నమోదు చేసి సిమోన్ రాజ్‌ను రిమాండ్‌కు, మైనర్ బాలుడిని జ్యూవెనల్ హోమ్‌కు తరలించినట్లు ఏసీపీ పేర్కొన్నారు.

పాలిసెట్ ఫలితాల్లో సత్తా

లాలాపేట: పాలిసెట్ ఫలితాల్లో తపస్ ఆధ్వర్యంలో శిక్షణ పొం దిన పలువురు విద్యార్థులు అర్హత సాధించారు. ఈ మేరకు తెలం గాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి మే 23 వరకు నగరంలోని పలువురు పేద విద్యార్థులకు పాలిసెట్ ఎంట్రెన్స్ టెస్టు కోసం ఆన్‌లైన్ ద్వారా ఉచిత శిక్షణ అం దించింది. మే 24న ప్రభుత్వం పాలిసెట్ అర్హతా పరీక్ష నిర్వహిం చగా సోమవారం వాటి ఫలితాలను వెలువడ్డాయి. తపస్ అందిం చిన ఉచిత శిక్షణతో 300 మంది ఆన్‌లైన్ శిక్షణ, మరో 500 మంది వాట్సాప్ ద్వారా స్టడీ మెటీరియల్ తీసుకుని ప్రిపేర్ అయిన విద్యార్థులంతా అర్హత సాధించినట్లు తపస్ రాష్ట్ర సహ అధ్యక్షులు ఉషారాణి తెలిపారు. వెయ్యి లోపు ర్యాంక్ సాధించిన వారు 10 మంది విద్యార్థులు ఉన్నట్లు పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తపస్ జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి అభి నందనలు తెలిపారు. గత 15 ఏళ్ల నుంచి తాము ఉచిత శిక్షణ ఇస్తు న్నామన్నారు.

'కాంగ్రెస్ హయాంలో బీసీలకు అన్యాయం'

లాలాపేట: కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రం లోనూ బీసీలకు తీరని అన్యాయం చేసిందని సౌత్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ ప్రొ.గాలి వినోద్‌కుమార్ ఆరో పించారు. సోమవారం తార్నాకలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోనియాగాంధీ నిజంగా తెలంగాణపై ప్రేమ ఉంటే రాష్ట్రంలో 52 శాతానికి పైగా ఉన్న బీసీ సీనియర్ నాయకులు వి. హనుమం తారావును ముఖ్యమంత్రిని చేసేదని పేర్కొన్నారు. ఉత్తరాది ఆధి పత్యాన్ని దేశంలో శాశ్వతంగా కొనసాగించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందన్నారు. దక్షిణాది రాష్ట్రాల సమస్యలపై వారికి పట్టింపు లేదన్నారు. ఉత్తరాధి పాలకుల ఆధిపత్యం నుంచి దక్షిణా దిని రక్షించుకోవాలంటే స్వయంపాలన, ఆత్మగౌరవం దిశగా మరో పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు.

ఆటోలో మరిచిపోయిన ల్యాప్‌టాప్ అప్పగింత

బంజారాహిల్స్: ఆటోలో మరిచిపోయిన ల్యాప్‌ట్యాప్‌ను పోలీ సులు ట్రేస్ చేసి బాధిత సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని చెంతకు చేర్చారు. రమ్య అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆదివారం తన కుటుంబసభ్యు లతో కలిసి జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడికి ఆటోలో వచ్చింది. అయితే ఆటోలోనే ల్యాప్‌ట్యాప్‌తో పాటు ఇతరత్రా తన వస్తువులు కలిగిన బ్యాగ్‌ను మరిచిపోయింది. ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసు కురాగా సీసీ కెమెరాల ఆధారంగా ఆటోడ్రైవర్‌ను గుర్తించి బ్యాగ్‌ను రమ్యకు అప్పగించారు. డీఐ దామోదర్ నేతృత్వంలో క్రైమ్ సిబ్బంది శంకర్, వివేక్‌లు బ్యాగ్‌ను బాధితురాలికి అప్పగిం చడంలో కీలకపాత్ర పోషించారు.